అశోక్ ఆలోచించాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రతి ఒక రైతుకు అండగా ఉంటామనీ,, రైతు పండించిన ఆఖరి గింజ వరకు కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందనీ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. అన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానంతరం మజ్జి శ్రీనివాసరావు మీడియా తో మాట్లాడుతూ ఈ ఏడాది ఊహించినంత వర్షపాతం లేని కారణం గా ఇప్పటికే సుమారు 9000 ఎకరాలు పంట నష్టపోయిందని ఇదే పరిస్థితులు కొనసాగితే మరో 25 వేల ఎకరాలు నష్టపో తాయని వ్యవసాయ అధికారులు తెలియజేశారన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుకు అండగా ఉంటుందని రైతు పండించిన ఆఖరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని శ్రీనివాసరావు తెలిపారు.

అశోక్ వ్యాఖ్యలను పునరాలోచించుకోవాలి

విజయనగరం: తెలుగుదేశం జనసేన సమన్వయ కమిటీ అనంతరం అశోక్ గజపతిరాజు చేసిన వ్యాఖ్యలను పునరా లోచించుకోవాలని మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అశోక్ గజపతి రాజు కేంద్రమంత్రిగా ఉంటూ విజయనగర ప్రాంతానికి గాని రాష్ట్రానికి గాని చేసింది ఏమీ లేదన్నారు. ఈ ప్రాంతాని తామేం చేశారో చెప్పలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి, వైసిపి నాయకులపై వ్యక్తిగత దూషణలు దిగుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని తెలుపుతూ మరోసారి ఇదే రకమైన వ్యాఖ్యలు చేస్తే తాము అదే రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బొబ్బిలి శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపికాపాటిల్

విశాలాంధ్ర-రామభద్రపురం : విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 90% వరకు తగ్గాయని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక ఎం పాటిల్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గతంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగ వైకల్యం గల పిల్లలకు స్వెటర్లు, పండ్లు పంపిణీ చేసి. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పగల దొంగ తనాలు చాలా వరకు తగ్గాయని ఈ ఏడాది 17 దొంగతనాలు జరిగాయని, రాత్రిపూట 88 వరకు జరిగాయని అన్నా రు. నిరంతరం పోలీ సులు గస్తి తిరుగు తూనే ఉంటారన్నారు. ఎక్కువగా భార్యాభర్తలు కేసులు నమోదు అవుతున్నాయని వాటిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఇరువురికి అవగాహన కల్పించి రాజి చేస్తున్నామని అన్నారు. రాజీ లేని కేసులలో 498 ఏ నమోదు చేసి 41 నోటీసులు బాధితుడికి అందజేస్తున్నామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రౌడీ షీటర్లు అక్కడక్కడ ఉన్నారని వారిపై మరల కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. గ్రామాల్లో మహిళా పోలీస్ వ్యవస్థ ఉందని తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్కు ఇన్ఫర్మేషన్లు వారి ద్వారా అందజేయడం జరుగు తుందని తెలిపారు. అలాగే ఎస్ సురేంద్ర నాయుడు సిబ్బంది పనితీరును కొనియాడారు. ఈ తనిఖీలలో బొబ్బిలి డిఎస్పి శ్రీధర్, రూరల్ సీఐ తిరుమలరావు, ఉన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం 56వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా స్థానిక గ్రంధాల యంలో శుక్రవారం నిర్వ హించిన కవి సమ్మేళన కార్యక్రమం ఆకటు ్టకుంది. సెమినార్లు రచయితలపై సందేశాలు వంటి విషయాలపై కార్యక్రమం చదవడం మాకిష్టం కార్యక్రమం తో పాటు పుస్తక ప్రదర్శన ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక హైస్కూల్ రచయిత కవి తెలుగు అధ్యాపకుడు ఎస్. తిరు పతి రావు పాల్గొని కవితలు, పద్యాలు వినిపించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రందాయల అధికారి సి. హెచ్.కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో తెర్లాం రిటైర్డ్ ఎం. ఇ. ఓ ఎం. సత్యన్నారాయణ , క్రాఫ్ట మాస్టర్ కే.విస్సూ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు .విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వైద్యాధికారిణి డా. సామ్రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-జామి: ప్రజలు విదిగా పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యకర సమాజానికి వారధి కాగలరని జామి పిహెచ్‌సి వైద్యాధి కారిణి డా. ఆర్.సామ్రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలం లోని జాగరం గ్రామంలో జరుగుతున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ వారానికి ఒకసారి గ్రామాల్లో, వీధి కాలువల్లో దోమలు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఇంటి పరిసరాలలో వాడి పడేసిన ప్లాస్టిక్ కప్పులు పాత టైర్లలో దోమలు వృద్ధి చెందకుండా చూడాలని కోరారు. పరిసరాల పరిశు భ్రతను ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరు తీసు కోవాలని కోరారు. అనంతరం జారగం, చింతాడ గ్రామాలలో వెల్‌నెస్ సెంటర్‌లను ఆమె తనిఖీ చేసారు. జగనన్న ఆరోగ్య సురక్షలో గుర్తించిన రిఫరల్ కేసులను రిఫరల్ ఆసుపత్రులకు పంపించి చికిత్స జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్ ప్రేమ్‌కుమార్, సిహెచక్‌వో ఫ్లారెన్స్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా చంద్రబాబు కే ఉంది

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పరిపాలన చేతగాని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన నష్టాన్ని పూడ్చి రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి పథంలో నడిపించే సత్తా చంద్రబాబు నాయుడుకే ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. శృంగవరపుకోట మండలం, కొత్తూరు గ్రామంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో నిర్వహించిన "భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారంటీ" నినాదంతో పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు గొంప క్రిష్ణ దిశా నిర్దేశం చేశారు. ఒక్క అవకాశాన్ని సాకుగా చూపి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి నష్టం కలిగించి అప్పులు చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఎలాగైనా ఓడించాలని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తురన్నారు. చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టోతోనే వైసీపీలో ఆందోళన మొదలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), రామకోటి (జనసేన మండల పార్టీ అధ్యక్షులు-శృంగవరపుకోట) జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆదారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు(వని మాజీ సర్పంచ్), మండా త్రినాధ్(మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), లగుడు ఎర్రినాయుడు (పెదకండేపల్లి సీనియర్ నాయకులు), బంగారునాయుడు (సీతంపేట సీనియర్ నాయకులు), శివ (కొత్తూరు టీడీపీ నాయకులు) పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
I.A.463/2021 in O.S. 23/2018
బిట్వీన్
సిద్దా అప్పారావు .... పిటిషనరు/వాది
ఎండ్:
సిద్దా సూర్యారావు వగైరాలు
.... రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు
R5 దిండి లక్ష్మి భర్త వెంకటరావు, వయస్సు 45 సం॥లు, చిన అమకాం గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం జిల్లా
R6 మల్లేపురెడ్డి మణి భర్త కోటి, వయస్సు 43 సం॥లు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం.
పై నెంబరు దావాలో యిందలి వాది, ప్రతి వాదిలపై ఇంజక్షన్ దావా దాఖలు చేసి యున్నాను. దరిమిలా ఐ.ఏ. 463/2021 Order22, Rule4 పిటిషనులో యిందలి రెస్పాండెంట్లు 5, 6 పార్టీలుగా చేరే నిమిత్తం పిటిషను దాఖలు చేసియున్నారు, సదరు పిటిషనులో 5,6 రెస్పాండెంట్లు తేది.21-11-2023 కి వాయిదా అయి యున్నది. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం 10-30గం॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరుకావలయును లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
(బై ఆర్డర్)
బొబ్బిలి,
తేది. 07-11-2023
కండాపు ప్రసాదర రావు
పిటిషనర్ వాది తరుపు వకీలు
బొబ్బిలి.

ఆన్‌లైన్లో కాదు అసలైన ఆటలు ఆడండి

వేగాస్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: శారీరక శ్రమలేఖ ఏసి రూమ్ లో కూర్చొని ఆన్లైన్ గేమ్ లో ఆడుతూ శారీరక ఆరోగ్యాన్ని మానసికంగానూ అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను. మైదానంలో కష్టపడే ఆటల వైపు ఆకర్షితులను చేయుటకు వేగాస్ కంపెనీ కందివలస గ్రామంలో క్రికెట్ పార్లమెంట్ ఏర్పాటు చేసింది. ఈ టోర్న మెంట్ నవంబర్ 26న ఎస్ఎంఎస్ గ్రౌండ్లో నిర్వహిస్తారు. పదో తరగతి లోపు చదువుతున్న విద్యార్థులు అర్హులు వీరికి కావలసిన టి షర్టు గెలిచిన వారికి మొదటి బహుమతి కింద 7000 రెండో బహుమతి కింద 5000 ఇస్తారు ఆసక్తి ఉన్న విద్యార్థులు 77939 32627 ఫోన్ నెంబర్ ని సంప్రదించగలరు.

ఆస్తిపన్ను వసూళ్ళను ముమ్మరంచేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆస్తిపన్ను వసూళ్ళను ముమ్మరం చేసి లక్ష్యాలను అధిగమించాలని కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం 14, 16, 49 నెంబరు సచివాలయలకు చేరుకుని ఆస్తి పన్ను వసూళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ఉన్న ఆస్తిపన్ను వసూళ్ళను ముమ్మరంచేసి లక్ష్యాలను అధిగమించాలని కార్యదర్శులను ఉద్యుక్తులను చేస్తున్నామన్నారు.

ఓటర్ల సవరణ ప్రక్రియ లో వచ్చిన ఫారం 6,7,8 లను వెంటనే ప్రాసెస్ చేయాలి

18, 19 సంవత్సరాల ఓటర్ల సంఖ్య పెరగాలి

అనామలీస్ ఫారాలను నవంబర్ 30 లోగా పూర్తి చేయాలి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర- విజయ నగరం: ఓటర్ల సవరణ ప్రక్రియ లో వచ్చిన ఫారం 6,7,8 లను వెంటనే ప్రాసెస్ చేయాలని, 10 నుండి 15 రోజుల మధ్యలో డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. 15 రోజులు దాటి పెండింగ్ ఉన్నవారికి నోటీసు లను జారీ చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫారం 6,7,8 క్లెయిమ్ ల పరిష్కారం, ఓటర్లు జనాభా నిష్పత్తి స్త్రీ పురుష ఓటర్ల నిష్పత్తి, ఎపిక్ కార్డుల జనరేషన్, వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తల పై చర్యలు తదితర అంశాల పై సమీక్షించారు. దరఖాస్తులు అంది 30, 45 రోజులు దాటి పెండింగ్ ఉన్న ఫారాలను ఈ సోమవారం లోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. రిజెక్ట్ కొట్టిన వాటికీ సహేతుకమైన కారణాలను కూడా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాల తెలిపారు. అనామోలీస్ ఫారాలన్నీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని పూర్తి చేయాలని సూచించారు. 18, 29 సంవత్సరాల ఓటర్ల సంఖ్య జిల్లాలో తక్కువగా ఉందని అర్హత గల యువకులు ఇంకా 6800 మంది ఉన్నారని, వారిని గుర్తించి ఓటర్లు గా చేర్పించాలని తెలిపారు. వచ్చే 10 రోజుల్లో ఈ విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పత్రికల్లో ఓటర్ల జాబితాల పై వచ్చే ప్రతికూల వార్తల పై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి విచారణ జరిపి అందుకు తగ్గ చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల తొలగింపు, నమోదు మరీ ఎక్కువగాను, తక్కువగాను ఉన్న చోట ఎఈఆర్ఓ లు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకొని పర్యవేక్షించాలని తెలిపారు. ఈపి రేషియో, జెండర్ రేషియో అసాధా రణంగా ఉన్న చోట ఇంకో సారి తనిఖీ చేయాలన్నారు. వచ్చే వారం లో రోల్ అబ్జర్వర్ శ్యామల రావు జిల్లాలో పర్యటించనున్నారని, బిఎల్ఓ లు వారి వద్ద ఉన్న రిజిస్టర్ లన్నీ అప్డేట్ చేసుకోవాలని తెపారు. ఎఈఆర్ఓ లు బి.ఎల్.ఓ లకు రిజిస్టర్ల నిర్వహణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. డిసెంబర్ నెల లో 2 రోజులు పాటు ఎన్నికల కమిషన్ అధికారులు జిల్లాలో పర్యటిస్తారని, ఎన్నికల కు సంబంధించిన అధికారులంతా జాగ్రత్తగా పని చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓ లు వెంకటేశ్వర రావు, సుధా రాణి, నూక రాజు , ఎన్నికల విభాగం ఎ.ఓ శ్రీకాంత్, డి.టి లు పాల్గొన్నారు.

18 ఏళ్ళు నిండిన వారందరిని ఓటర్లు గా చేర్పించాలి

అంతకు ముందు కలెక్టర్ వెబెక్స్ ద్వారా అన్ని కాలేజీ ల ప్రిన్సిపాళ్ళ తో మాట్లాడుతూ , 19 ఏళ్ళు నిండిన యువతను ఓటర్లు గా చేర్చడానికి ఎన్నికల కమిషన్ 4 కట్ ఆఫ్ తేదీలను ఇచ్చిందని తెలిపారు. 1 జనవరి 2024 , 1 ఏప్రిల్ 2024, 1 జూలై 2024, 1 అక్టోబర్ 2024 నాటికీ 18 ఏళ్ళు నిండుతున్న వారంతా ఓటర్లు గా చేరుటకు అర్హులేనని, వారందరిని గుర్తించి జాబితాలను సిద్ధం చేసుకొని, ఓటర్లుగా చేర్పించడానికి దరఖాస్తు లను అందజేయాలని అన్నారు. యువతను ఓటర్ల గా చేర్చడం లో కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

SOUTH INDIAN Bank
డోర్ నం.27-14-1, వార్డ్ నం.16, స్నేహ ఆర్కేడ్, దాసన్నపేట, విజయనగరం, ఏపీ-535002,
ఇమెయిల్ ఐడి-br0991@sib.co.in
బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం
బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కిందపేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున తాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :24-11-2023 మ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

వ. సం.	బంగారు రుణ ఖాతా నం.	పేరు	తనాఖా పెట్టిన తేదీ	తనఖాబంగారం బరువు (మొత్తం బరువు గ్రాములో)	బంగారు రుణం మొత్తం
1	09916530002927	పెంటమణి రమేష్	03-03-2023	11.74	42,500
2	09916530002928	పెంటమణి రమేష్	03-03-2023	23.2	82,800
3	09916530002929	పెంటమణి రమేష్	03-03-2023	11.99	45,000
4	09916530002937	పెంటమణి లక్ష్మి	04-03-2023	9.30	33,000
5	09916530002938	పెంటమణి లక్ష్మి	04-03-2023	15.03	41,600

మరింత సమాచారం కొరకు దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్)ను 6352632523/9023724780 పై సంప్రదించగలరు.
సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

23న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పురపాలక సంఘం పరిధిలో గల 31వార్డుల ప్రజాప్రతినిధులు,వైసీపీ పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ నెల 23వ తేదీన జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో బొబ్బిలి పురపాలక సంఘంలోగల 31వార్డుల నుంచి వైసీపీ శ్రేణులు, అభిమానులు అంతా కలిసి పెద్ద యెత్తున పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, గోళగాన రమాదేవి, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో గ్రంథాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా డివిఈవో ప్రస్తుత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భీమ శంకరరావు ప్రారంభించారు. ఈ మేరకు కళాశాల లైబ్రేరియన్ అల్లూరి పద్మావతి పుస్తక ప్రదర్శన నిర్వ హించారు. విద్యార్థులు మనోవికాసం పెంపొందించ చదానికే కాకుండా పోటీ పరీక్షలకు తయారయ్యేలా పుస్తకాలు ఏర్పాటు చేసినట్లు భీమాశంకర్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

అన్ని సచివాలయాల్లో ఏపీకి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకుకావాలంటే కార్యక్రమాలు

పార్టీఅధ్యక్షుడు బొంగు చిట్టిరాజు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లోరాష్ట్ర వైఎస్సార్సీపీ ఆదేశాలతోపాటు జిల్లాపార్టీ అదేశాలు, ఎమ్మెల్యే అలజింగి జోగారావు సూచనలు, సలహాలమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకుకావాలంటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు.ఎమ్మెల్యే జోగారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్లుగా చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు గూర్చి వివరిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే మూడు గ్రామ సచివాలయాల్లో పూర్తి చేసినట్లు చెప్పారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమంలో బాగంగా ముందుగా సచివాలయం ఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ ఫైన్ బోర్డును మండల అధికారులు, సచివాలయంసిబ్బంది, వాలంటీర్లుతో కలిపి ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయం పరిదిలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు వివరాలు దీనిలో ఏర్పాటుచేసి బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రధాన కూడలివద్ద ఏర్పాటుచేసిన జెండాను పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు , గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఎగురవేస్తామన్నారు. తరువాత ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వాలంటీర్లుతో కలిసి తెలియజేస్తున్నామని చెప్పారు.

బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గా సంజీవి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: భారతీయ జనతా పార్టీ పార్వతీపురం నియోజకవర్గ కన్వీనర్ గా సొండి సంజీవి ని ఆ పార్టీ నియమించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని నన్ను నియోజకవర్గ కన్వీనర్ గా నియమించిన పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచనల మేరకు నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేసి కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను నియోజకవర్గంలోని సీతానగరం బలిజిపేట పార్వతీపురం మండలాలతో పాటు మున్సిపాలిటీలోని ప్రజల్లోకి తీసుకువెళ్లి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.కో కన్వీనర్‌గా రొంపిల్లి ప్రభాకరరావును ఆ పార్టీ నియమించింది.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు గ్రంధాల యాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా, వాటి ద్వారా యువత, పెద్దలు, విద్యార్థులు, ప్రజలకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకునే విధంగా చేరువకావడానికి అధికారుల ఆదేశాల మేరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించటం జరిగిందని శాఖా గ్రంథాలయ అధికారి గణేష్ బాబు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్ర లేఖనం పోటీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు హేమ సుందర్ పోటీలను ప్రారంభించారు. ఈ చిత్ర లేఖనం మనం మన ఊరు గ్రంథాలయం అనే అంశంపై పోటీ నిర్వహించారు. ఈ పోటీలో గవర్నమెంట్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులు మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోసింహాచలం,శేషగిరి, ప్రశాంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణపై అపోహలు సృష్టించే వారిపై కఠిన చర్యలు

- మద్దతు ధరకంటే తక్కువకు విక్రయించ వద్దు
- గ్రామాల్లో అపోహలు సృష్టిస్తే వాలంటీర్లు సమాచారం అందించాలి
- అపోహలు, రూమర్లు సృష్టించే వారిపై క్రిమినల్ చర్యలు: కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అన్నారు. ధాన్యం సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేసామని, ధాన్యం సేకరణపై అపోహలు, రూమర్లు సృష్టించే వారిపై క్రిమినల్ చర్యలు తీసు కోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. ధాన్యం సేకరణపై అధికారులు, మిల్లర్లు, లారీ సంఘ ప్రతినిధులతో శుక్రవారం జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 3.23 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, రైతులు తమ ధాన్యాన్ని జిల్లాలో ఏర్పాటు చేసన 185 కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు విక్రయించ వచ్చని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకంటే తక్కువకు విక్రయించ వద్దని ఆయన సూచించారు. రైతులను ప్రలోభపెట్టి, యిబ్బందిపెట్టి తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చించారు. రైతుభరోసా కేంద్రం స్థాయిలో వాలంటీర్లకు సమావేశం ఏర్పాటుచేసి ధాన్యం సేకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణపై గ్రామాలలో ఎవరైనా అపోహలు సృష్టిస్తే వాలంటీర్లు సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో మొదటి పదిరోజులు కీలకమని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని అంచనా వేసి ముందుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎటువంటి యిబ్బందులు లేకుండా, రైతుల నుండి పిర్యాదులు లేకుండా సివిల్ సప్లయి, రవాణా, వెలుగు, జి.సి.సి., వ్యవసాయ, సహకారశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గత సంవత్సరం ఎదురైన యిబ్బందులు, లోపాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంచనాలకు మించి వాహనాలు సిద్ధం చేయాలన్నారు. మిల్లర్లు బ్యాంకు గ్రారంటీలను ఈ నెల 20వ తేదీకల్లా అందించాలని, మిల్లర్ల బకాయిలు బ్యాంకు గ్యారం టీలుగా మార్చాలని అన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన పది హేను లక్షల గన్ని బ్యాగులు సిద్ధంచేసి, రైతు భరోసా కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. టెస్టింగు మిషన్లు, బయోమెట్రిక్ మిషన్లు సిద్ధంచేయాలన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారులు, రెవిన్యూ డివిజినల్ అధికారులు, వ్యవసాయ, సివిల్ సప్లయి అధికారులు ప్రతిరోజు ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. వాతావరణ మార్పులపై రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు.ఈసమావేశంలో జాయింటు కలెక్టరు ఆర్.గోవిందరావు, రెవిన్యూ డివిజినల్ అధికార్లు కె.హేమలత, ఎం.లావణ్య, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు ఎం దేవుళ్ల నాయక్, జిల్లా సప్లయి అధికారి శివప్రసాద్, జిల్లా వ్యవసాయ అదికారి కె రాబర్ట్ పాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆదివారం నిడగల్లులో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని నిడగల్లు గ్రామంలో ఆదివారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు నిడగల్లు మాజీసర్పంచ్, టీడీపి నాయకులు గాజాపు మంగమ్మ తాతబాబులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బొబ్బిలి, పార్వతీపురం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి లు బేబీనాయన, బోనెల విజయ్‌చంద్ర, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవితోపాటు నియోజకవర్గంలోని సీతా నగరం, పార్వతీపురం, బలిజిపేట మండలాల టీడీపీ కీలకనాయకులు, జనసేన కీలకనాయకులు పాల్గొంటారని తెలిపారు. వారితోపాటు మూడు మండలాల టీడీపీ, జనసేన అభిమానులు పెద్దఎత్తున పాల్గొంటారని తెలి పారు. మరిపివలస నుండి నిడగల్లు వరకు స్వాగతఏర్పాట్లు, నృత్యా లు, మేళతాళాలతో, దింశా నృత్యంతో, పటాస్ సామాగ్రితో స్వాగత సత్కారాలు,ఊరేగింపు నిర్వ హిస్తామని తెలిపారు. గ్రామంలో పెద్దఎత్తున బహి రంగసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తమగ్రా మంలో టీడీపి అభిమానులు, కార్యకర్తలు కలిసికట్టుగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి సీతానగరం మండలంలోని టీడీపీ, జనసేననాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని వారుకోరారు.

హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలి

డిఐఒ డాక్టర్ టి. జగన్మోహనరావు సూచన

విశాలాంధ్ర-బెలగాం: హైరిస్క్ గర్భిణీలను గుర్తించి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మో హనరావు సూచించారు. ఈ మేరకు ఆయన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్సి) శుక్రవారం సాయంత్రం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో గర్భిణీలకు పక్కాగా ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు నిర్వహించాలని తద్వారా గర్భిణీల్లో ఉండే ఆరోగ్య సమస్యలు గుర్తించవచ్చని, వీటిని హైరిస్క్ గర్భిణీలుగా పరిగణించాలని సూచించారు. హైరిస్క్ కు కారణమైన ఆరోగ్య సమస్య నివారణ చర్యలు చేపట్టి క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తల్లి-బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం అందుబాటులో ఉన్నాయని హైరిస్క్ గర్భిణీల ఆరోగ్య సేవల నిమిత్తం వీటిని ఉపయోగించాలని సూచించారు. రక్త హీనత ఉన్న గర్భిణీలకు ఐరన్ సుక్రోస్ ఇంజెక్షన్లు కొరకు పిహెచ్సిలకు చేర్చేందుకు తల్లి-బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం వినియోగించవచ్చని సూచించారు. సంబంధిత సచివాలయం సిబ్బంది ఆర్సిహెచ్ పోర్టల్ లో హైరిస్క్ గర్భిణీ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయలన్నారు. అనంతరం ఆయన పిహెచ్సిలో వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. టీకా కార్యక్రమం అనంతరం మిగులు వ్యాక్సిన్ ను పరిశీలించాలని ఫార్మసిస్ట్ కు సూచించారు. వ్యాక్సిన్ స్టాక్, వినియోగం, మిగులు నివేదికలు ఎప్పటికప్పుడు ఈవిన్ లో ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. అత్యవసర చికిత్సకు అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచాలన్నారు. జెఎస్ రిఫరల్స్, ఆరోగ్యశ్రీ అర్హుల చికిత్స కొరకు అవసరమైన కార్యచరణ త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

మాదలింగి-కురుపాం రోడ్డు లో ఏనుగుల గుంపు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నుండి మాదిలింగి వెళ్లే ప్రధాన రహదారిలో శుక్రవారం సాయంత్రం ఏడు ఏనుగుల గుంపు సంచ రిస్తున్నాయని పరిసర ప్రాంతాల్లో తిరిగే ప్రజలు, వాహన దారులు అప్రమత్తంగా ఉంటూ ప్రయాణించాలని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఏనుగుల గుంపు సమీప పంట పొలాలను , చెరుకు,అరటి తోటల్లో తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నయి. ఈ సందర్భంగా ఆ గ్రామాల రైతులు మాట్లాడుతూ వ్యవసాయ పనులు చేస్తూ పంటలను సాగు చేసుకుంటు నిత్యం పొలాల్లో ఉండి జీవనం సాగిస్తుంటామని అందరూ వ్యవసాయ నమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని ఈ ఏడాది లో రెండు సార్లు ఏనుగులు పంటలు నాశనం చేశాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ క్షణాన ఏమి చేస్తాయోనని భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి మా ప్రాంతం నుండి ఏనుగులను దూర ప్రాంతాలకు తరలించి మా పంటలను మా ప్రాణాలను కాపాడాలని కోరారు.

ఘనంగా నాగులచవితి పండుగ వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం/ సీతానగరం/ బలిజిపేట: పార్వతీపురం, సీతానగరం, బలిజి పేట మండలాల్లో నాగుల చవితి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయంపూట ఇంటిల్లపాది స్నానాలు చేసి ఇంట్లో దీపాలు వెలిగించి అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి పంటపొలాల్లో ఉండే పుట్టలవద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా సర్పాలుఉండే పుట్టలువద్ద శుభ్రపరిచి,ముగ్గులు వేసి, అలంకరణచేసి పత్రి, పుష్పాలతో పూజలు నిర్వహించారు. పుట్టలోపాలు ను, నూలుదంచి చేసిన నూముద్ద ఉండలని, చిల్లర డబ్బులను, గుడ్లను పుట్టలో వేసి మొక్కులు తీర్చుకున్నారు. సర్పాల నిలయాలు పుట్టలు వద్ద చేసే పూజలు వల్ల పంటలు బాగా పండుతాయని,ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజలు నమ్ముతారు.పూజలు అనంతరం పుట్టదగ్గర ఉండే మట్టినితీసి చెవులకు రాసుకొని పుట్టబంగారమని చెప్పుకోవడం గమనార్హం. చాలాగ్రామాల్లో పెద్దఎత్తున కుటుంబాలుకలసి నాగులచవితి పండుగ ఘనంగా జరుపుకున్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో జగన్ ఒక కొత్త చరిత్ర సృష్టించారు

ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర రాజకీయాల్లో జగన్ ఒక కొత్త చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శృంగవరపుకోట మండలం, కృష్ణాపురం సచివాలయం పరిధిలో పల్లె నిద్ర అనంతరం స్థానిక ప్రజలతో నాయకులతో కలిసి ఆ గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. తదనంతరం నాయకులతో కలిసి అల్పాహారం సేవించి అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కదుబండి మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకువెళ్లి ఒక ఎమ్మెల్యే మారుమూల గ్రామంలో ప్రజలతో కలిసి ఉండే విధంగా చేసి పరిపాలనను ప్రజల వద్దకే చేర్చి ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక కొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. నయాపైసా అవినీతి లేకుండా పేదలు, అర్హులైన మహిళలకు వివిధ పథకాలకు సంబంధించి డీబీటీ విధానం ద్వారా సుమారు రూ.2.40లక్షల కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేశారనే విషయం గుర్తు చేశారు. కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, కృష్ణాపురం సర్పంచ్ యామిని దేవి, ఈశ్వరరావు, సీతారాంపురం ఎంపీటీసీ గుమ్మడి సన్యాసప్పుడు, మామిడిపల్లి రమణ, ఎస్.కోట సీతంపేట అప్పల సత్యం, వేమలి జగదీష్, మరియు గ్రామ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పెద్దలు, ప్రజలతో కలిసి రామాలయం శంఖుస్థాపన పూజల్లో పాల్గొన్నారు.

జాతీయ డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ఆశయ యూత్ అసోషియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తు విద్యార్థులను యువతను విజ్ఞాన వైపు తీసుకువెళ్తున్నారు. శుక్రవారం 56వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు భాగంగా చీపురుపల్లి శాఖ గ్రంథాలయ ఆవరణలో పాఠకులకు జాతీయ డిజిటల్ లైబ్రరీ కి సంబంధించిన ఎలా రిజిస్ట్రేషన్ చేసె పద్ధతి ను అ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ అవగాహన కల్పించారు. అయన మాట్లాడుతూ భారత కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పథకం. ప్రవేశ పెట్టిదని జాతీయ, అంతర్జాతీయ డిజిటల్ గ్రంథాలయాలను ఒకే అంతర్జాల కిందకి తేవడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. చాలా పుస్తకాలకు విద్యాసంస్థల సభ్యులకు ఉచితంగా చదువుకొనే అందుబాటు కల్పిస్తుంది. భారత్ ప్రభుత్వ జాతీయ డిజిటల్ లైబ్రరీ ద్వారా ఎంతో విలువైన విద్యా సంబంధిత సమాచారం ఎప్పుడైనా ఎక్కడైనా ఒక్క క్లిక్‌తో సులువుగా పొందవచ్చు ఈ విజ్ఞాన సంపదను 70 భాషల్లో 60కి పైగా అంశాలపై 15 లక్షల ఈ-బుక్స్, వేలాది మీడియో పాఠాలు, 10 వేలకు పైగా ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించిన డిజిటల్ తరగతతులు, 2 లక్షల ఆడియో పాఠాలు, టెక్నాలజీ, సైన్స్, వ్యవసాయం, విలువలతో కూడిన విద్య వంటి ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. టెక్నికల్ రిపోర్ట్స్ , వీడియోలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు 200 భాషలు ఇందులో వున్నాయని అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం లైబ్రరీయన్ ఎ. బుచ్చింనాయుడు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మున్సిపాలిటీలోపలు వార్డులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా మెయిన్ రోడ్లో ప్రతీ షాపుకువెళ్లి టీడీపిమినీ మేనిఫెస్టో,మహాశక్తి కార్యక్రమాలు గూర్చి వివరిస్తున్నట్లు ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు.నియోజకవర్గంలో కూడా ముమ్మరంగా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అరుకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్,బోను దేవీ చంద్రమౌళి, జి.చంద్ర మౌళి, కోలబాబు,కోలా మధుసూదనరావు, పోల సత్య నారాయణ, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్,కొల్లి తిరుపతిరావు, రౌతు వేణు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం నాగుల చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో పుట్టలవద్దకు వారు వెళ్లి ప్రజలతో మమేకమైన బాబు భవిషత్ గ్యారంటీ కార్యక్రమ కరపత్రాలు పంపిణీ చేసారు.

కులగణన-2023 సర్వేపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: కులగణన-2023 సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి దీనిపై శిక్షణ ఇచ్చారు.త్వరలో జరుగనున్న కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, సహాయ గణాంక అధికారి సతీష్, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాల పట్ల విద్యార్థుల ఆసక్తి చూపాలి

జిల్లా శాఖ గ్రంథాలయ నిర్వాహకులు ధర్మారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గ్రంథాలయాల పట్ల విద్యార్థులు ఆసక్తికరపరచాలని విజ్ఞానంతో ఉన్నత స్థితి కలుగుతుందని జిల్లా శాఖ గ్రంథాలయం నిర్వాహకులు ఆరిక. ధర్మారావు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కవిసమ్మేళనాలు విద్యార్థులకు పుస్తక పఠనం సెమినార్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానజ్యోతులని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం భారతదేశానికి సామాజిక, ఆర్థిక ,ఆరోగ్య, సాంస్కృతిక పునర్వికాసానికి దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు పఠనం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. మంచి పుస్తకం వంద మంది మంచి స్నేహితులతో సమానం అన్నారు. విజ్ఞానం పెంపొందించు కోవడం వల్ల పోటీ ప్రపంచాన్ని జయించవచ్చన్నారు.

పవర్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కునాయివలసలో పవర్ ఉన్న ట్రాన్సఫార్మర్ నే దొంగలించి దొంగలు వారి సత్తా చూపించారు. రైతుల పంపుసెట్లు కు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్సఫర్ ను గ్రామ సమీపన అమర్చారు.. ఈ ట్రాన్సర్మ్ పైన కన్నేసిన దొంగలు రాత్రి పవర్ అపి ట్రాన్సుర్మార్ ను అలవోకుగా దొంగలించారు.ఎలక్ట్రికల్ ఏ. ఈ తెలిపిన వివరాలు మేరకు గురువారం రాత్రి అక్కడి ట్రాన్సుర్మార్ ను గుర్తు తెలియని వారు దొంగలించారని, గ్రామ సమీపన వున్నా ఏ. బి స్విచ్ అపి, ట్రాన్సఫర్మార్ నుకిందకు దించి అందులో ముఖ్యమైన భాగాలను,ఇప్పి దొంగలించారాని, మళ్ళీ యదావిధిగా అమర్చారని ఎలక్ట్రికల్ ఏ, ఈ జోగి నాయుడు అన్నారు. దీని విలువ సుమారు 3లక్షలు 50 వేలు రూపాయలు పైన ఉంటుందని ఆయన అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

బంగారు నగల వ్యాపారంలో వినూత్న కార్యక్రమాలతో మలబార్ గోల్డ్ : డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బంగారు నగల వ్యాపారంలో వినూత్న కార్యక్రమాలతో మలబార్ గోల్డ్ ముందుకు సాగుతుందని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శుక్రవారం మలబార్ గోల్డ్ షోరూమ్ లో నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న ఆర్టిస్ట్రీ షోను ఆమె లాంఛనం గా ప్రారంభించారు. అనంతరం వివిధ రకాల బంగారు,వజ్ర ఆభరణాలను ఆశాంతం పరిశీలించారు. స్వర్ణభరణాలతో పాటు వజ్రభరణాలను వినూత్న రీతిలో రూపొందించిన విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నేటి నుండి 20వ తేదీ వరకు నాలుగు రోజులపాటు మలబార్ గోల్డ్ షోరూం లో ఆర్టిస్టరీ షో నిర్వహించడం మహిళా లోకానికి అదృష్టమని అన్నారు. రకరకాల వజ్రాభరణాలు స్వర్ణాభరణాలు వినూత్న డిజైన్లలో లభించడం గొప్ప విషయం అన్నారు. మగువల మనసులను కట్టిపడేసే విధంగా ఆభరణాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోలగట్ల వెంకటరమణి, షోరూం మేనేజర్ సురేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఉందాం

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జిల్లా వ్యవసాయ సలహా మండలి తీర్మానం

విశాలాంధ్ర-విజయనగరం : అన్నదాతకు అండగా నిలవాలని, పంట నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి నిర్ణయించింది. ఛైర్మన్ గేదెల వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లాలోని వర్షాభావ పరిస్థితులు, రబీకి నీటి సరఫరా, చెరకు మద్దతు ధర, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, బొబ్బిలి ఎంఎల్‌ఏ శంబంగి వెంకట చినప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లాకు కరువు నిబంధనలు వర్తించవు: జిల్లాలో ఈ ఏడాది సుమారు 2,32,586 ఎకరాల్లో ఉబాలు జరిగాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు చెప్పారు. అయితే వర్షపాతం లోటు కారణంగా ఇప్పటికే సుమారు 9,221 ఎకరాల్లో పంట ఎండిపోయిందని, మరో 24,332 ఎకరాల్లో ఎండిపోయేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కరువు నిబంధనలను వివరించారు. వర్షపాతం లోటు 19 శాతం కంటే తక్కువ నమోదైనప్పుడే కరువు పరిస్థితి వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబరు 30 నాటికి జిల్లాలో 9 శాతం లోటు మాత్రమే నమోదయ్యిందని, తేమ శాతం, ఇతర అంశాలను కూడా పరిగణన లోకి తీసుకున్నా, జిల్లాలోని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించేందుకు అవకాశాలు లేవని చెప్పారు. అయినప్పటికీ కొద్ది రోజుల్లో జిల్లాలో కేంద్ర బృందం పర్యటిస్తుందని, ఏమైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని చెప్పారు. సలహా మండలి ఛైర్మన్ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, పండిన చోట అత్యధిక దిగుబడి వస్తుందని, మరికొన్ని చోట్ల పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పంట నష్టపోయిన రైతుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని కోరారు. వారికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా నిబంధన లను సడలించాలని, ఈ మేరకు మండలి తీర్మాణం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, పంట దెబ్బతిన్న ప్రాంత రైతుల ప్రయోజనాలకు విఘాతం కల్గకుండా పంటకోత నమూనాలను నిర్వహిస్తామని, రైతులకు బీమా పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పారు.

చెరకు ధర నిర్ణయం వాయిదా

జిల్లాలో చెరకు పంటకు మద్దతు ధర నిర్ణయాన్ని వాయిదా వేశారు. భీమసింగి చక్కెర కర్మాగారం పరిధిలో సుమారు 11వేల టన్నులు, ఎన్‌సిఎస్ పరిధిలో 90వేల టన్నులు చెరకు దిగుబడి వస్తుందని కేన్ కమిషనర్ వివరించారు. చెరకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చిన సంకిలి సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు చెప్పిన ధరలను జెడ్‌పి ఛైర్మన్, జిల్లా కలెక్టర్, ఎంఎల్‌ఏ శంబంగి అంగీకరించలేదు. రైతులకు మరింత ప్రయోజనం కలిగేలా ధరలను, ఇన్సెంటివ్‌ను పెంచాలని కోరారు. దీనిపై వచ్చే సోమవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, అందరి అభిప్రాయాలను తీసుకొని మద్దతు ధరను ఖరారు చేయాలని నిర్ణయించారు.

రబీకి నీళ్లిచ్చే పరిస్థితి లేదు

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో ఇన్‌ఫ్లోను దృష్టిలో పెట్టుకొని రానున్న రబీకి సాగునీటిని అందించే పరిస్థితి లేదని తోటపల్లి, మడ్డువలస, తాటిపూడి రిజర్వాయర్ల ఇంజనీర్లు స్పష్టం చేశారు. కొన్నిచోట్ల ఖరీఫ్ లోనే నీళ్లు తగినంతగా ఇవ్వలేకపోయామని చెప్పారు. రబీకి నీటి విడుదల విషయంలో ముందే స్పష్టమైన ప్రకటన చేస్తే, రైతులు ప్రత్యామ్నాయ పంటలను వేసుకుంటారని సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వర్రావు కోరారు. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, రానున్న రోజుల్లో జిల్లా త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు. దీనిపై వీలైనంత త్వరగా నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించి తగిన నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.

ప్రతీ ధాన్యపు గింజా కొనుగోలు చేస్తాం

జిల్లాలో పండిన ప్రతీ ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెలాఖరుకు ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. ప్రతీ వాహనానికి జిపిఎస్ ఉంటుందని, అన్ని రైతు భరోసా కేంద్రాల్లో కూడా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. కొనుగోలుకు చేస్తున్న ఏర్పాట్లను సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి వివరించారు. జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యమంతటినీ కొనుగోలు చేయాలని, సాధారణ రకాలతోపాటు, సూపర్ ఫైన్ రకాలను కూడా తీసుకోవాలని కోరారు. వీలైనంత త్వరగా ధాన్యం డబ్బులు చెల్లించాలని కోరారు.

పిఎం జీవనజ్యోతి బీమా - గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ధీమా

తక్కువ ప్రీమియంతో ఎక్కువగా లబ్ధి

ఖాతాదారుల చైతన్యంతో ముడిపడిన భవితవ్యం

విశాలాంధ్ర-వేపాడ : ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాపథకం, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలు బ్యాంకు ఖాతాదారులకు ధీమానిస్తున్నాయని చెప్పవచ్చు. ఈ బీమా పథకాలలో తక్కువ ప్రీమియం చెల్లించడం ద్వారా రెండు లక్షల బీమాను పొందే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా పథకంలో చేరేందుకు ఏడాదికి రూ 436 లు చెల్లించాల్సి ఉంది. ఈ పథకంలో చేరితే బ్యాంకు ఖాతా నుండి బీమా సొమ్ము చెల్లింపు ఆన్లైన్ లో చెల్లింపు జరుగుతోంది. 18నుండి 50ఏళ్ళ లోపు వయసు గలఖాతాదారులు సహజ మరణం పొందితే సంబంధిత బ్యాంకు నామినీకి రెండులక్షల బీమా సొమ్మును అందజేస్తుంది. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రమాదవసాత్తు మరణిస్తే నామినీకి రెండులక్షల బీమా సొమ్మును అందజేస్తారు. ఏడాదికి కేవలం ఇరవై రూపాయలు మాత్రమే ప్రీమియం బ్యాంకు ఖాతా నుండి చెల్లింపు జరుగుతుంది. ఈ పథకంలో చేరేందుకు 18ఏళ్ళ నుండి 70ఏళ్ళ వయసుకు మించి ఉండరాదు. నిబంధనలు పాటిస్తూ ఈ పథకంలో చేరిన కశింకోట లక్ష్మణ (నీలకంఠ రాజపురం)ఇటీవల సహజ మరణం పొందగా స్థానిక ఏపీజివి బ్యాంకు వారు నామినీదారు కశింకోట చిన్నమ్మకు రెండు లక్షలరూపాయల బీమా సొమ్మును అందించి వీధిన బడ్డ ఆ కుటుంబానికి అండగా నిలిచింది. ప్రజలు చైతన్యవంతులై ఈ పథకాల్లో చేరితే భవితవ్యం చక్కగా ఉంటుందనడంలో సందేహం లేదు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయమందించిన మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం బొడ్డవర పంచాయతి మరుపల్లి గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితులను మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కె.లలితకుమారి అగ్ని ప్రమాదంపై ఆరా తీశారు. సుకూరి కొండమ్మ ఇంట్లో గ్యాస్ లీకై మంటలు వ్యాపించి చుట్టూ పక్కన ఉన్న ఇళ్లకు మంటలు చెలరేగడంతో మొత్తం ఐదు ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అగ్ని ప్రమాద బాధితులైన మల్లేష్ చింతల, సుకూరి కొండమ్మ, గొంద దేముడు, దూరి ఎండన్నదొర, పొంకాయల రాములమ్మ కుటుంబాలకు కుటుంబానికి రూ.2500, ఒక రైస్ బ్యాగ్, 2 బెడ్ షీట్స్, పప్పుదినుసులు తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుందని, బాధితులకు భరోసా ఇచ్చారు. అదనంగా నిరుపేదలైన ఐదు కుటుంబాలకు తగిన సహాయం అందించాలని ప్రభుత్వ అధికారులను విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.భూపాల్నాయుడు, శ్రీను రాజు, సూరప్పరావు, సత్తిబాబురాజు, కృప, సన్యాసిరావు, బీసెట్టి అరుణ, జ్యోతి, చక్కా కిరణ్ కుమార్, చెల్లయ్య, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు శంకరయ్య మరణం కార్మిక లోకానికి తీరని లోటు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పోరాటయోధుడు శంకరయ్య మరణం కార్మిక లోకానికి రైతు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, అతను ఆశయాలు కొనసాగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు పిలుపు ఇచ్చారు.ఆదివారం మండలంలోని అద్దాపు శీల పంచాయతీ బంటువానివలసలో జరిగిన సంతాప సభలో శంకరయ్య ఫోటోకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రైతు నాయకులు బంటు దాసు పూలదండ వేసి నివాళు లర్పించారు. సిపిఎం పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ శంకరయ్య గారు డిగ్రీ చదువుతూ విద్యార్థి దశలోనే బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా పోట్లాడి జైలుకు వెళ్లిననేత ,స్వాతంత్ర సమరయోధులు, 102 సంవత్సరాలు శతాబ్ది యోధులు, రైతు ప్రజా పోరాటాల, సామాజిక ఉద్యమ నాయకులు సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు, తమిళనాడు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అఖిల భారత కిసాన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా రైతాంగ ఉద్యమాన్ని నడిపిన సమరశీల పోరాట యోధులు శంకరయ్య గారి పోరాట స్ఫూర్తితో జిల్లాలో మన ప్రాంతంలో రైతు, కార్మిక ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అతని ఆశయ సాధనకు అందరూ సన్నద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాకాడ ఇందిరా సిపిఎం పార్టీ సభ్యులు, రైతు సంఘం, నిర్వాసితుల సంఘం,యువజన సంఘం నాయకులు బంటు ఆదినారాయణ, ఏ. కూర్మయ్య, బంటు విజయ్, సిహెచ్ శ్రీరాము శివుని నాయుడు, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మించిన స్లాబ్ తొలగింపు

విశాలాంధ్ర-కొత్తవలస: విజయనగరం-కొత్తవలస రహదారిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా రాత్రికి నిర్మించిన స్లాబ్ ను శుక్రవారం రెవిన్యూ అధికారులు జెసిబి తో తొలగించారు. కొత్తవలస రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 121/2 లో స్మశాన భూమి పరిధిలో అనుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. బుధవారం రాత్రి నిర్మించిన స్లాబ్ కట్టడాన్ని శుక్రవారం జెసిబి తో రెవెన్యూ అధికారులు తొలగించారు.

పోరాటయోధుడు శంకరయ్య మరణం తీరనిలోటు: సీపీఎం

విశాలాంధ్ర-పార్వతీపురం: పోరాట యోధుడు శంకరయ్య మరణం తీరనిలోటని సీపీఎం నేతలు తెలిపారు. శుక్రవారం మండలంలోని అద్దాపుశీల పంచాయతీ బంటువానివలసలో జరిగిన సంతాప సభలో శంకరయ్యఫోటోకు సిపిఎంపార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంటు దాసు తదితర నాయకులు పూలదండలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. సిపిఎంపార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ శంకరయ్యడిగ్రీ చదువుతూ విద్యార్థి దశలోనే బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా పోట్లాడి జైలుకు వెళ్లిననేతన్నారు.స్వాతంత్ర సమరయోధులు, 102 సంవత్సరాలు శతాబ్దియోధులు, రైతు ప్రజా పోరాటాల, సామాజిక ఉద్యమ నాయకులు సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు, తమిళనాడు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అఖిల భారత కిసాన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా రైతాంగ ఉద్యమాన్ని నడిపిన సమరశీల పోరాట యోధులు శంకరయ్య పోరాట స్ఫూర్తితో జిల్లాలో మన ప్రాంతంలో రైతు, కార్మిక ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అతని ఆశయ సాధనకు అందరూ సన్నద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాకాడ ఇందిరా సిపిఎం పార్టీ సభ్యులు, రైతు సంఘం, నిర్వాసితుల సంఘం,యువజన సంఘం నాయకులు బంటు ఆదినారాయణ, ఏ. కూర్మయ్య, బంటు విజయ్, సిహెచ్ శ్రీరాము, శివున్నాయుడు, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటాం : ఎమ్మెల్యే

బాధితులకు రూ.25వేల ఆర్థిక సాయమందించిన ఎమ్మెల్యే కదుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, బొడ్డవరం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం కారణంగా ఐదు గుడిసెలు కాలిపోయిన బాధితులను ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఐదుగురు బాధితులకు మొత్తం రూ. 25వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా అగ్నిప్రమాదం జరిగిన కారణాలను బాధితులు ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కదుబండి వెంట రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, బొడ్డవర సర్పంచ్ డి.మీనా, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, బొడ్డవర గ్రామ పెద్దలు బి.మురళీరాజు, సన్యాసిదేముడు, విశాఖ పార్లమెంటరీ ఎస్టీ కన్వీనర్ కేతా వీరన్న, ఎంపీటీసీ, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

బకాయిలు ఇప్పించు నాగన్నా...

పిఆర్టీయు విజ్ఞాపన



విశాలాంధ్ర-బెలగాం : నాగులచవితి సందర్భంగా నాగేంద్రునికి ఉద్యోగ, ఉపాధ్యాయులకు, కార్మికులకు రావలిసిన బకాయిలు ఇప్పించమని పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ముఖ్యమంత్రికి కలలో కనిపించి ఇప్పించు తండ్రీ అని సూర్యనారాయణ వేడుకొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పిఆర్సీ, కరువు భత్యం, ఎర్నడ్ సెలవు, పిఎఫ్, ఎపి జిఎల్ఐ మొదలగు బకాయిలు వేల కోట్ల ఉన్నాయి అవి ఇప్పించు మహాప్రభో అని నాగేంద్రునికి విజ్ఞాపన పత్రం అందజేశామని, ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని కోరారు. పార్వతీపురం పిఆర్టీయు కార్యదర్శి గుంపస్వామి నాయుడు, గరుగుబిల్లి ప్రధానకార్యదర్శి మర్రాపు రామారావు నాయుడు, వీరఘట్టం మండలం ఆర్గనైజింగ్ కార్యదర్శి మరిచర్ల ధనుంజయ నాయుడు, పెన్సనర్ల తరుపున శీర గంగునాయుడు, పిఆర్టీయు నాయకుడు కలగట్ల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

గుడి నిర్మాణపనులు వేగవంతం చేయండి

ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: దేవాదాయ శాఖ నిధులతో నిర్మిస్తున్న పరిదేశమ్మ గుడి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని బానాదిలో టీటీడీ నిధులతో నిర్మిస్తున్న పరిదేశమ్మ గుడి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగవంతంగా పనులు పూర్తిచేస్తే వెంటనే బిల్లులు కూడా మంజూరు చేస్తామన్నారు.ఈ పరిశీలనలో ఆయన వెంట విశాఖ కనక మహాలక్ష్మి ఆలయ ఈఓ రమణ, సూపరెండెంట్ ఇంజనీర్ శేఖర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గేష్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ సురేష్, ఆలయ కమిటీ సభ్యులు గుమ్మడి అర్జునరావు, గుమ్మడి చిన్నం నాయుడు, గుమ్మడి శ్రీను, గుమ్మడి గణేష్, కన్నంనాయుడు, సత్యం, రామకృష్ణ, తాతయ్యలు, ఈశ్వరరావు, గంగాధర్, నర్సిబాబు,సన్యాసినాయుడు, చప్ప గణేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి...

తిరుమలకు పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తన నివాసమైన విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర గ్రామం నుండి తిరుమల తిరుపతికి 43 రోజుల పాటు 820 కి.మీ.ల జయహో జగనన్న పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 10వ రోజు శుక్రవారం ఉదయం 06:30 గంటలకు తుని నియోజకవర్గం తొండంగి మండలం బెండపూడి గ్రామంలోని రాజుగారి మామిడి తోట వద్దనుండి ప్రతిపాడు నుండి కత్తిపూడి వద్దకు వెంట నడుస్తున్న 26మంది అభిమానులతో చేరుకునేసరికి ఎస్.కోట మండల కేంద్రం నుండి ఎం.ప్రసాదరావు, వీరపాత్రుడు, బ్రహ్మాజీ, సంతోష్ తదితరులు ఎమ్మెల్సీ రఘురాజుని కలిసి, సత్కరించి, పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో వారి వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలనే దృఢ సంకల్పంతో చేపట్టిన పాదయాత్రకు పలు వర్గాల నుండి విశేష స్పందన వస్తోందని తెలిపారు. అవినీతి లేని పాలనను జగనన్న అందిస్తున్నారని, అర్హులకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తు చేశారు. ప్రజలంతా ఈ మార్పును గమనించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్సీ రఘురాజు కోరారు.

టిడిపి వీరాభిమాని రాఘవేంద్రని అభినందించిన టిడిపి నియోజకవర్గ బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: కైకలూరుకి చెందిన తెలుగుదేశంపార్టీ వీరాభిమాని విభిన్న ప్రతిభావంతుడు పోతుల రాఘవేంద్ర ఒంటి కాలితో ఈనెల 8వ తారీఖున కైకలూరు నుంచి ఒడిస్సా సరిహద్దు వరకు తెలుగుదేశంపార్టీ-జనసేన పార్టీ జెండాలతో వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి,అలాగే భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో సైకిల్ యాత్ర చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిన్న రాత్రి సమయంలో బొబ్బిలి చేరుకుంటున్నట్లు తెలుసుకున్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబినాయన రాఘవేంద్ర ని కోటలోకి ఆహ్వానించి వారిని కలసి ఈ సైకిల్ యాత్రలో వారి సాధక బాధలు అడిగి తెలుసుకొని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ,దారి ఖర్చులు నిమిత్తం కొంత డబ్బును సహాయంగా అందించారు. పోతుల రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా రేపటి తరం కోసం ఆలోచించి రాబోవు 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ కూటమికి ప్రజలందరూ ఓటేసి గెలిపిస్తూ, ఆంధ్రప్రదేశ్ ని రక్షించుకొనే బాధ్యత మనందరిపై ఉందని ఆకాంక్షించారు.

తెనాలి లో జరిగే సబ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ కు జిల్లా నుండి 34 మంది క్రీడాకారులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 18, 19 న గుంటూరు జిల్లా తెనాలి లో జరగబోయే సబ్ జూనియర్ క్యాడేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ కు జిల్లా నుండి 34 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాణ అయ్యలు, సిహెచ్ వేణు గోపాలరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం క్రీడలకు ఎంతో ప్రాచుర్యం ఉందని ప్రతి ఒక్కరూ దీనిని ఉపయోగించుకోవాలన్నారు. చిన్ననాటి నుండే ఏదో ఒక క్రీడపై ఆసక్తి చూపించి పూర్తిస్థాయి తర్ఫీదు పొందాలన్నారు. క్రీడలు ప్రభుత్వ ఉద్యోగాలకు కీలకం అన్నారు. కార్యక్రమంలో కోచస్ యశస్విని , గగన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పిఎఫ్ డబ్బులు ఏమయ్యాయో తేల్చండి : యూటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: ఉపాధ్యా యులు జెడ్పీ పిఎఫ్ మినహా యింపు డబ్బులు ఏమయ్యాయో, ఎక్కడ ఉన్నాయో తేల్చాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా విభజన తరువాత సెప్టెంబరు 2022 వరకు పిఎఫ్ సెక్షన్ కు మినహాయింపులు క్రెడిట్ అయ్యాయని, కానీ 2022 అక్టోబరు నెల నుండి నేటి వరకు పిఎఫ్ సెక్షనకు క్రెడిట్ కాలేదన్నారు. ఈ విషయమై జెడ్పీ విజయనగరం వారిని అడిగితే డిప్యూటీ సిఇఓ లాగిన్లోకి మీ పిఎఫ్ మినహాయింపులు రావాలని కానీ లాగిన్లో కనబడలేదన్నారని, జిల్లా ట్రజరీ అధికారులను, సబ్ ట్రజరీ అధికారులను సంప్రదించగా ఆన్లైన్ లోనే ప్రక్రియ జరుగుతుందని మా చేతుల్లో ఏమీ లేదని అన్నారని, ఈ విషయమై రాష్ట్ర ఖజానా అధికారులకు లెటర్ ఆర్.సి నెం 965 ద్వారా తే 8-11-2023 న పంపించామని జిల్లా ట్రెజరి అధికారులు చెప్పారని తెలిపారు. ఉపాధ్యాయుల పిఎఫ్ కోట్లాది రూపాయల డబ్బులు సమస్య వెంటనే పరిష్కరించాలని జిల్లా ట్రజరి అధికారులకు యుటిఎఫ్ జిల్లా శాఖ మెమోరాండం ఇచ్చిందని, సుమారు 1500 మంది టీచర్ల డబ్బులు గూర్చి రాష్ట్ర ఖజానా అధికారులకు లెటర్ పెట్టామని అక్కడ నుండి వచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా ట్రజరి అధికారులు చెప్పారన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. జిల్లా ట్రజరీ అధికారులను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కె. మురళి, జిల్లా కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావులు ఉన్నారు.

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



విశాలాంధ్ర-జామి: యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. మండలం లోని భీమసింగిలో ఉన్న శ్రీ బాలాజీ కళాశాలలో జరిగిన సమావేశానికి ఇల్లా ప్రధాన కార్యదర్శి జెవిఆర్‌కె ఈశ్వరరావు, కార్యదర్శి జి.రాజా రావులు ముఖ్యఅతిధిలుగా హాజరయ్యారు. ముందుగా పలు అంశాలపై సమావేశంలో అనంతరం మండల నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వ హించారు. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షులుగా కొత్తలి వెంకటరావు, అధ్య క్షులుగా వి. వాసుదేవరావు, సహాధ్యక్షులుగా ఐవి.రమణ, ఎం.రూపవతి, ప్రధాన కార్యదర్శిగా ఎం.తాతంనాయుడు, కోశాధికారిగా బి.శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. అలాగే ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా ఎం.వెంకటనాయుడు, జి. వెంకటరావు, ఆర్.దేముడు బాబు, వై.శ్యామలా, ఎ.రాము, ఎల్.రమేష్‌నాయుడులను ఎన్నుకున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై మొదలైన ఎస్ ఎఫ్ ఐ నిరవధిక నిరాహార దీక్షలు

విద్యా రంగాన్ని పరిరక్షించే వరకు పోరాటం కొనసాగుతుంది

అని తెలిపిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ)అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. ప్రారంభ సూచికగా రాష్ట్ర కార్యదర్శి ఏ అశోక్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టుగానే తయారయ్యాయి అని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి ఇప్పటికీ సొంత భవనాలు కేటాయించని పరిస్తితి చూస్తుంటే ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థం అవుతుందని దుయ్యబట్టారు. ఎప్పటికైనా విద్యార్థుల కోసం పోరాడే సంఘం ఎస్ ఎఫ్ ఐ అని తెలిపారు. దీక్ష మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ పరిస్తితి దయనీయంగా ఉందని , ఏ హాస్టల్ లోనూ పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమంచని పరిస్తితి ఉందని విమర్శించారు. విద్యార్థులు గా నిరాహార దీక్ష కి దిగడానికి ప్రధాన కారణం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ,చేతగాని తనం ,అవినీతే అని విమర్శించారు. విద్యార్థుల తిరుగుబాటుకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉందని విమర్శించారు. దీక్షకు మద్దతు పలికిన పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి శంకర రావు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని , కానీ అవి ఈ పట్టణ పాలకులకు పట్టకపోవడం దౌర్భాగ్యం అని విమర్శించారు. ఎస్ ఎఫ్ ఐ కేంద్ర కమిటీ సభ్యులు సిహెచ్ పావని మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న సమస్యలు పెరుగుతున్నాయి కానీ వాటికి పరిష్కారం ఈ పాలక ప్రభుత్వాలు చుపించట్లేదు అని దుయ్యబట్టారు. దీక్ష కు మద్దతు తెలిపిన శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ వి లక్ష్మి, ఐద్వ జిల్లా కార్యదర్శి రమణమ్మ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల పిల్లలే ప్రభుత్వ బడుల్లో ,కళాశాలల్లో చదువుతున్నారని , వారి కోసం పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ కి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ నిరవధిక నిరాహార దీక్షలో కూర్చున్న వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సి.హెచ్ వెంకటేష్, పి రామ్మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి జె రవి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పి రమేష్, కె రమేష్, ఎస్ సమీరా, ఎస్ఎఫ్ఐ నాయకులు భారతి, డేవిడ్ ఉన్నారు దీక్షకు సిఐటియు ఉపాధ్యక్షులు టి సూర్య నారాయణ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ మద్దతు తెలిపారు.

కరువు మండలాలను ప్రకటించడానికి నిర్దేశించిన నిభందనలు

పంటల భీమాలో పంట కోత ప్రయోగాల ఆవశ్యకత

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీటీ రామారావు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : కరువు ప్రతిపాదన నివేదిక తయారు చేయు నిబంధనల ప్రకారం జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకు ఖరీఫ్ కాలంగా పరిగణంలోకి తీసుకోబడుతుందని. జిల్లాలో ఖరీఫ్ 2023 సం. గాను జూన్ నుండి సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం నమోదయినందున జిల్లాలో మొత్తం 4.21 లక్షల ఎకరాల (వ్యవసాయ, ఉద్యాన మరియు ఇతర పంటలు) సాధారణం విస్తీర్ణంకి గాను 30 సెప్టెంబర్, 2023 వరకు 3.53 లక్షల ఎకరాలు(84%) సాగు కాగా ఈ రోజు వరకు 3.90 లక్షల ఎకరాలు(93%) సాగు అయినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీటి రామారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల తేమ శాతమును, భూగర్భ జలాల నిల్వల మరియు రిమోట్ సెన్సింగ్ ఆధారముగా ఈ కరువు పరిస్థితిని అంచనా వేసి నివేదికలను కేంద్ర ప్రభుత్వమునకు పంపడము జరుగుతుందని. సెప్టెంబర్ నాటికి వాతావరణ పరిస్థితులు ప్రకారము ఎటువంటి కరువు పరిస్థితులు కనిపించకపోవడం వలన అదే నివేదికను కేంద్ర ప్రభుత్వంనకు సమర్పించడం జరిగిందన్నారుకరువు మండలముగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకారము కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుందని ఈ నిబంధనల ప్రకారం ముందుగా మాండేటరీ సూచికలు మరియు ఇంపాక్ట్ సూచికలు గా విభజించారన్నారుతప్పనిసరి సూచికల విభాగంలో వర్షపాతము మరియు బెట్టను గుర్తించాల్సి ఉంటుందని ఈ రెండు అంగీకరించినచో ఆ మండలాలకు తదుపరి ఇంపాక్ట్ ఇండికేటర్స్ ను గుర్తించాల్సి ఉంటుందన్నారు. అయితే జిల్లలో ఈ రెండు ప్రామాణికాలు సాధారముగా నమోదవడము వలన జిల్లా లో ఒక్క మండలము కూడా కరువు మండలముగా గుర్తింపబడలేదని తెలిపారు. ఇంపాక్ట్ ఇండికేటర్స్ కింద సాగు వివరములు, నెల తేమ శాతమును, భూగర్భ జలాల నిల్వలు మరియు రిమోట్ సెన్సింగ్, రిజర్వాయర్ నీటి లభ్యత మరియు భూగర్భ జలాల లభ్యత లను ప్రామాణికముగా పరిశీలించవలసి ఉంటుందని, ఈ ఐదు ఇండికేటర్లలో భాగంగా ఏ మండలాలు అయితే తప్పనిసరిగా మూడు ఇండికేటర్స్ అంగీకరించబడతాయో ఆ మండలాలలో గ్రౌండ్ ట్రూథింగ్ రిపోర్ట్ గమనించాల్సి ఉంటుందన్నారు అయితే జిల్లాలో ఈ ప్రామాణికాలు ఆధారముగా జిల్లా లో ఏ ఒక్క మండలము కూడా కరువు మండలముగా గుర్తింపు పడలేదన్నారు.దీనితో పాటుగా గ్రౌండ్ ట్రౌతింగ్ నివేదిక అనగా వ్యవసాయ శాఖ మరియు పశుసంవర్ధక శాఖ వారు క్షేత్రస్థాయి స్థాయిని పరిశీలించి పంటలు ఎండిపోవుట గురించి, మరియు పశువులకు గడ్డి మరియు దాణా సమకూర్చుటకు ఇబ్బందులు గూర్చి తెలియజేయాల్సి ఉంటుందన్నారు జిల్లాలో ఖరీఫ్ కాలము అనగా 1.6.2023 నుండి 30.9.23 వరకు పరిశీలించబడిన సూచికలను రాష్ట్ర ప్రభుత్వమూ ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించడం జరిగిందన్నారు. జిల్లాలో పంటలు ఎండిపోవుట గూర్చి అక్టోబర్ రెండవ పక్షం లో సరియైన వర్షపాతం నమోదు కానందున నివేదికలు అందిందని. కానీ కరువు మండలాల ప్రతిపాదన ను పంపడానికి గడువు ముగిసినందున, రబీ కాలము మొదలైనందున ఈ నివేదికను పంపించుటకు వీలు పడలేదన్నారు ప్రస్తుతం ఉన్న పంటల పరిస్థితిని అనుసరించి పంటల బీమాను వర్తింపజేయాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ నుండి ఎదురైన వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోవడం మొదలైంది, కానీ కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం అక్టోబర్ నుండి రబీ కాలము పరిగణనలోకి వస్తుందని కనుక కరువు ప్రతిపాదనలను పంపించడానికి రబీ కాలం మొత్తం పూర్తయిన తరువాత మాత్రమే పంపించడానికి వీలు పడుతుందని తెలిపారు. జిల్లా వర్షాధారిత జిల్లా అయినందున నాట్లు ఆలస్యంగా వేయడం జరుగుతుంది, తద్వారా ఖరీఫ్ కాలం కూడా ఆలస్యంగా మొదలవుతుంది కావున ఖరీఫ్ లో సాగు అయిన విస్తీర్ణం రబీ కాలమున నమోదు చేయడం జరగదన్నారు

ప్రస్తుతం ఉన్న పంటల పరిస్థితిని గమనించి రోజువారి ఎండిపోతున్న పంటల నివేదికను తీసుకోవడం జరుగుతుందని ప్రస్తుత వాతావరణ వర్షాభావ పరిస్థితులు వలన ఇప్పటివరకు 9387 ఎకరాలు (4%) వివిధ రకాల పంటలు అనగా వరి, ప్రత్తి, చిరుధాన్యాలు ఎండిపోవడం జరిగిందని , రానున్న వారం రోజులలో వర్షాలు లేకపోతే 25,023 ఎకరాలు (9%) పంట ఎండిపోవుటకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతిరోజు నివేదికను రాష్ట్ర యంత్రాంగానికి సమర్పించుట జరుగుతోందన్నారు. ఈ పంట నమోదు చేస్కొన్న ప్రతీ రైతునకు ఉచిత పంటల భీమ వర్తిస్తుందని ఈ ప్రక్రియలో రైతు కట్టవలసిన మొత్తము పైకము ప్రభుత్వము చెల్లిస్తుందన్నారు. ప్రతీ 250 ఎకరముల యూనిట్ కు ఒక పంట కోత ప్రయోగము జరుగుతుందని. ఈ క్రమములో జిల్లలో 2024 వరి పంట కోత ప్రయోగాలను ప్రణాళిక విభాగము వారు నిర్దేశించారన్నారు. ఈ పంట కోత

19న జరిగే ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్ ను మహిళా పార్కులో మహిళలు వీక్షించే ఏర్పాట్లు

డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 19వ తేదీన జరగనున్న ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్ ను మహిళా పార్కులో వీక్షించేందుకు మహిళలందరూ పాల్గొనాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. ఈ మేరకు కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు. శుక్రవారం మహిళా పార్కులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్ తిలకించేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతారు అన్నారు సెమీఫైనల్స్ లో గెలుపొందిన భారత్ జట్టు ఈనెల 19వ తేదీన జరగనున్న ప్రపంచ క్రికెట్ పోటీలో ఫైనల్స్ కు చేరడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ఫైనల్ మ్యాచ్ ను మహిళలతో కలిసి వీక్షించేందుకు మహిళా పార్కులో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే మహిళా పార్కులో ఏర్పాటు చేసిన పెద్ద స్క్రీన్ నుండి వీక్షించేందుకు అవకాశం ఉందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టెంట్లు వేసి, కుర్చీలను ఏర్పాటు చేసి ఆనందోత్సాహాల నడుమ క్రికెట్ మ్యాచ్ ను తిలకించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు నగరంలోని మహిళలందరూ మహిళా పార్కు వద్దకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. అలాగే లైవ్ ఫుడ్ స్టాల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచులో భారత జట్టు సిక్స్ లు కొట్టే సమయంలో డ్రమ్స్ వాయిద్యాలతో మరింత ఉత్సాహభరితంగా భారత జట్టుకు ప్రోత్సాహాన్ని ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు మహిళా పార్కునకు విచ్చేసేవారికి పది రూపాయలు ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్ తిలకించేందుకు మాత్రం మహిళలందరికి పూర్తి ఉచితంగా ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళలతో పాటు బాలికలు కూడా ప్రవేశించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. అరుదుగా వచ్చే ఇటువంటి అవకాశాన్ని నగరంలోనున్న మహిళలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్క్ నిర్వహణ కమిటీ సభ్యులు ఉమా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జరిగిన కంచమ్మ జాతర

-వేలాది మంది భక్తులు హాజరు - జనసంద్రమైన ఆలయప్రాంగణం



విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరక ముడిదాం మండలం కొండలావేరు, భగీరధపురం,బాడాం గ్రామ ప్రజలు ఇలవేల్పు ఆరాధ్య దైవం అయిన శ్రీ కంచమ్మ తల్లి ఘనంగా అంగరంగ వైభవం గా జరిగింది. సాయంత్రం మూడు గంటలు నుండి వేలాదిమంది భక్తులు హాజరు అయి తల్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతర సాయంత్రం వేళలో జరుగుతున్న నేపథ్యంలో మెరకముడిదాం మండల భక్తులు తో పాటు ఇతర మండలాలు నుండి వేళ సంఖ్యలో జాతరకు హాజరు అయి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వేలసంఖ్యలో యువకులు మాత్రమే హాజరు అవుతారు. భక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగింది. మునుపెన్నాడు లేని విధంగా ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యి తల్లికి మొక్కులు చెల్లించుకోవటం గమనార్హం. ఆలయ కమిటీ సభ్యులు కొండకు నలుప్రక్కలు భక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కొండపైన భక్తులు కోసం మంచినీటి సౌకర్యం, ప్రసాదం ఏర్పాటు చేశారు. తల్లి దర్శనానికి వెళ్లే భక్తులును ఆపటం కమిటీ సభ్యులుకు కష్ట తరం అయ్యింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బుధరాయవలస పోలీసులు ఎస్ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తల్లి దర్శనం చేసుకున్న వారిలో ప్రముఖులు మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ సిరువూరి వెంకటరమణ రాజు, మాజీ ఆర్ ఇ సి ఎస్ వైస్ చైర్మన్ ఎస్ కృష్ణ మూర్తి రాజు స్థానిక సర్పంచ్, ఎం పి టి సి లు వున్నారు. ఏది ఏమైనా కంచమ్మ తల్లి ఘనంగా జరిగింది అనటంలో సందేహం లేదు.



పదునెక్కిన పోక్సో చట్టం - వరుస శిక్షలతో బెంబేలెత్తుతున్న పోక్సో నిందితులు

ఎస్పీ ఎం.దీపిక



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోక్సో కేసుల్లో నిందితులకు పోక్సో ప్రత్యేక న్యాయస్థానం వరుసగా శిక్షలు ఖరారు చేయడంతో కోర్టు విచారణకు హాజరవు తున్న నిందితుల వెన్నులో వణుకు మొదలయ్యింది. 2023 సంవత్సరంలో ఇప్పటి వరకు 8 పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలను పోక్సో ప్రత్యేక న్యాయస్థానం విధిం చడం వెనుక కేసుల్లో పోలీసు అధికారుల దర్యాప్తు, సాక్ష్యాలు సేక రణ, సాంకేతిక నైపుణ్యం, ప్రాసిక్యూషను విచారణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం, కేసులను నిరంతర పర్యవేక్షించి, సమీక్షించడం, బాధి తులకు న్యాయం చేయాలనే సంకల్పం వంటి అంశాలు క్రియా శీలక పాత్ర పోషిస్తు న్నాయని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు. గతంలో పోక్సో కేసులు నమోదైనప్పటికీ న్యాయస్థానాల్లో విచా రణలో జాప్యం తలెత్తేది. నేడు పోక్సో కేసులను ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు, పోలీసు వాదనలను వినిపించేందుకు ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు జరగడంతో సత్ఫలితాలిస్తు న్నాయన్నారు. ఇటీవల పోక్సో కేసుల్లో నేరాల నిరూపణలో సంబంధిత పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం, ఉన్నతాధికారులు పలుమార్లు దర్యాప్తును ప్రాథమిక స్థాయిలోనే పరిశీలించి, లోపాలను గుర్తించి, దర్యాప్తు అధికారులకు సూచనలు చేయడంతో నిందితులు శిక్షింపబడతారన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా సాక్ష్యం చెప్పే విధంగా శ్రద్ధ చూపడం, రాష్ట్ర డిజిపి జే.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో కొన్ని తీవ్ర నేరాలను ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి ప్రాసిక్యూషను ప్రగతిని ఎప్పటికప్పుడు నిరంతర పర్యవేక్షించడం, దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను సేకరించి, నేరంలో నిందితుడి పాత్రను న్యాయస్థానంలో శాస్త్రీయంగా నిరూపించగలగం శిక్షల ఖరారుకు తోడ్పడు తున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సంవత్సరం 8 పోక్సో కేసుల్లో నిందితులు శిక్షింపబడగా, వాటిలో 5 కేసుల్లో నిందితులు 20సం.లకు పైబడి జైలు జీవితం అనుభవించే పరిస్థితులు తెలిపారు.

స్వగ్రామంలో ఎమ్మెల్యే కడుబండి నాగులచవితి వేడుకలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు.

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు గజపతినగరం నియోజకవర్గంలో తన స్వగ్రామమైన గుచ్చిమిలో శు క్రవారం నాగుల చవితి వేడుకలను నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలసి పుట్ట వద్దకు చేరుకొని నాగదేవతకు పూజలు జరిపారు. అలాగే పుట్టలోని నాగదేవతకు పాలుపోశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ కోట నియోజకవర్గం లోని ప్రజలందరిని నాగదేవత అనుగ్రహించి ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులతో పాటు వైసీపీ నాయకుడు కడుబండి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



వేపాడ: మండలంలోని అన్ని గ్రామాలలో నాగులచవితి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామ శివార్లలో గల పుట్టల వద్దకు చేరుకొని నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామికి గుడ్లు, పాలు, తంగేడు పూలు, నువ్వుల లడ్డూ తదితర సామగ్రి సమర్పించి పూజలు చేసారు. అలాగే నాగులచవితిని పురష్కరించుకొని గౌరమ్మఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బానాదిలో కూడా గౌరమ్మను తెచ్చి ఊరేగింపు జరిపారు. ఈ నాగులచవితి పండగలో చుట్టాలు బంధువులు, ఆడపిల్లలు అల్లుళ్ళు అధికసంఖ్యలో తరలివచ్చి పండగ సంబరాల్లో పాలుపంచుకున్నారు.

గుమ్మలక్ష్మీపురం: మండల పరిధిలో నాగుల చవితి సందర్భంగా గిరిజన గ్రామాల్లో వేడుకలను సాంప్రదాయబద్ధంగా జరుపు కున్నారు. ఉపవాసం ఉండి పుట్ట దగ్గర పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి. దీపారాధన చేసి, నువ్వుండలు, వడపప్పు, పానకము, పచ్చిపాలను నైవేద్యంగా పెట్టి. పూజలు జరుపుకున్నారు. దీనివల్ల సర్ప దోషాలు పోతాయని నమ్మకం.



శృంగవరపుకోట : మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలను శు క్రవారం జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి రైతులు, ప్రజలు కుటుంబాలతో కలిసి పొలాల గట్లపైన, కళ్ళాలు, మైదానాల వెంబడి ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పాలు, చిమిడి, గుడ్లు వంటివి సంప్రదాయం ప్రకారం సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. పూజాదికాలు అనంతరం మెడలో నాగుల తువ్వాలను ధరించారు. పుట్టలు వద్ద బాణాసంచా సామాగ్రి కాల్చి చవితి చిన్నారులు, యువత సంబరాలు చేసుకున్నారు.



తెర్లాం: మండలంలో శుక్రవారం నాగుల చవితి పూజలు పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి గుడ్లు వేసి బక్తి తో నాగుల పూజలు జరుపు కుంటున్న భక్తులు. పల్లెటూరులో కుటుంబాలతో సైతం చిన్నపిల్లలు తీసుకుని ఘనంగా నాగదేవత కు పూజలను జరుపుకుంటున్న ప్రజలు

చీపురుపల్లి : నాగులచవితి సందర్భంగా ముందుగా అందరికి నాగులచవితి శు భాకాంక్షలు తెలియజేస్తూ చీపురుపల్లి జడ్పీటీసీ సభ్యులు మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, శిరీష కుటుంబ సభ్యులు ఆర్డిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న పుట్టలో పాలు, గుడ్లు వేసి పూజ చేశారు. జిల్లాల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, ముఖ్యంగా రైతులు పొలాల్లో వెళ్లేటప్పుడు నాగేంద్రుడి వల్ల ఏ హాని కలగకూడదని నాగేంద్రుని వేడుకున్నారు. జంతువులను పూజించడం భారత సనాతన సంప్రదాయంగా వస్తున్న ఆచారం. కారణం సమస్త జీవకోటిలోనూ ఈశ్వరుడు ఉన్నాడని విశ్వసిస్తారు. అంతేకాకుండా మానవుడి మనుగడ ఆరంభమైనప్పటి నుంచి జంతువులతో కలిసి జీవిస్తున్నాడు. ప్రకృతిని ఆరాధిస్తున్నాడు. అందులో భాగంగానే సర్పాలను కూడా పూజిస్తున్నాడు. వేదాల్లో నాగ పూజ కనిపించకున్న. సంహితాల్లో, బ్రాహ్మణాల్లో ఆ ప్రసక్తి వస్తుంది. నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు. ముఖ్యంగా దీపావళి అమవాస్య తర్వాత వచ్చే కార్తిక శుద్ధ చవితి నాడు నాగు పాములను కొలుస్తారు. దీన్నే నాగుల చవితి అని అంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అన్నారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ చదువు, భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు బాగుందని సీఎం జగన్ మామయ్య మాకు బాగా చదువు నేర్పుతూ మంచి భోజనం పెడుతున్నారని చెప్పడంతో సంతోషించి అల్పాహారం ఏర్పాటు చేశారు వీరి తో పాటు జిల్లా పీఆర్టీయూ అధ్యక్షులు వలిరెడ్డి రవీంద్రనాయుడు, మొండేటి శ్రీను, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



వంగర : నాగులచవితి ని గ్రామాల్లో ఎంతో ఘనంగా జరిగాయి. చవితి అనేది నాగదేవతలను పూజించడానికి జరుపుకునే హిందూ పండుగ. ఇది మతపరమైన ప్రాముఖ్య తను కలిగి ఉంది. శు క్రవరంనాడు ప్రజలు పుట్టలు వద్దకు కుటుంబాలు సమేతంగా వెళ్లి పూజలు చేశారు. నాగుల నుండి ఆశీర్వాదం పొందామని బావిస్తున్నారు. ఈ రోజున తెల్లవారుజామునే లేచి కుటుంబాల్లో అందరూ తలంటు స్నానం చేసి అధికంగా ఎరుపు రంగు దుస్తులు ధరించారు. మరి కొద్దిమంది వారు నచ్చిన దుస్తులను ధరించి పూజలు బయలు దేరి పూజలు చేశారు.అంతకు ముందుగా స్నానమాచరించి ఇంటి కుటుంబ పెద్ద స్త్రీ ఇంటిని శుభ్రం చేసుకోనిగడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు కట్టుకొన్నారు. చలిమిడిని(బెల్లం,నువ్వులతో,అంతేకాకుండా,బెల్లం బియ్యపిండితో చేసే ఉండలను చేసి చిన్న చిన్న ఉండలుగా చుట్టి,అరటి పండ్లు, వడపప్పు వంటి వాటిని నైవేద్యానికి సిద్ధం చేసి ఇంట్లో దీపారాధన చేసుకోని పూజకు ముందు నాగేంద్ర అష్టోత్తరము, నాగేంద్ర స్తోత్రము, నాగస్తుతి, నాగేంద్ర సహస్రనామాలను కొంతమంది పఠిస్తూ,తర్వాత ఇంటి దగ్గరలో ఉన్న పుట్ట వద్దకు వెల్లారు.పుట్ట దగ్గర పసుపు, కుంకుమతో పూజించి, దీపం పెట్టారు. తెచ్చిన నువ్వుండలు,బియ్యం పిండి ఉండలు ఆహారాలను నైవేద్యంగా సమర్పిస్తుండటం ఆనవాయితీ. వీటన్నింటి కి ముందు పుట్టలో ఆవు పాలను పోయటంఅనంతరం ఉండలను,కొంత మంది కోడి గుడ్లను పుట్టలో కుటుంభంలో ఉన్నటువంటి మొత్తం అందరూ వేసి,అక్షింతలు చేతిలో పట్టుకుని పుట్ట చుట్టూ మూడు సార్లుసంతానం కోసం ఎదురుచూసే వారు కూడా నాగుల చవితి నాడు పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి.. పుట్టమన్నును తీసి పొట్టకు రాసుకుంటే.. గర్భాశయ సమస్యలు తొలగిపోయి,పిల్లలు పుడతారని చాలా మంది నమ్ముతారు. ఈ రోజు నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల ఇంట్లో ధన, ధాన్యాలకు లోటు ఉండదని బావిస్తారు. హిందూ సంప్రదాయంలో నాగ పంచమి, నాగుల చవితి వేడుకలు ప్రత్యేకంగా చెబుతారు. నాగుల చవితిని భక్తి శ్రద్ధలతో పూజించి, అనంతరం నువ్వు ఉండలప్రసాదాన్ని ఆరగించారు. రోజు పగలంతా కొన్ని గ్రామాల్లో కొన్ని కుటుంబాలు ఉపవాసం ఉండటం,కొన్ని గ్రామాల్లో ఉదయం పూజ పూర్త య్యేవరకూ ఉండి భోజనం చేయటం ఆనవాయితీ. నాగుల చవితి నాడు 'ఓం నాగేంద్రస్వామినే నమ:పుట్ట మన్నును తీసి చెవికి పెట్టుకుంటే చెవి బాధలు, కంటి బాధలు తగ్గుతాయని నమ్మకం. సంతానం కోసం ఎదురుచూసే వారు కూడా నాగుల చవితి నాడు పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి.. పుట్టమన్నను తీసి పొట్టకు రాసుకుంటే.. గర్భాశయ సమస్యలు తొలగిపోయి.. పిల్లలు పుడతారని చాలా మంది నమ్ముతారు. ఈ పండుగ శివుడు, విష్ణువు, కాటికేయ మ గణేశుడితో ముడిపడి ఉంది, వీరంతా పాములతో ముడిపడి ఉన్నారు. వివాహిత స్త్రీలు తరచుగా ఉపవాసాలు పాటించ టం,వారి పిల్లల శ్రేయస్సు కోసం ప్రార్థినలు చేశారు.వ్యవసాయం, నీటి శు ద్దీకరణలో పాములు పోషించే ప్రయోజనకరమైన పాత్ర కారణంగా హిందూ సంస్కృతిలో పాము పూజ ముఖ్యమైనదిగా చెప్పక తప్పదు.సంతానం కోసం ఎదురుచూసే వారు కూడా నాగుల చవితి నాడు పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి.. పుట్టమన్నను తీసి పొట్టకు రాసుకుంటే.. గర్భాశయ సమస్యలు తొలగిపోయి,పిల్లలు పుడతారని చాలా మంది నమ్ముతారు. ఈ రోజు నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల ఇంట్లో ధన, ధాన్యాలకు లోటు ఉండదని బావిస్తారు. హిందూ సంప్రదాయంలో నాగ పంచమి, నాగుల చవితి వేడుకలు ప్రత్యేకంగా చెబుతారు. నాగుల చవితిని భక్తి శ్రద్ధలతో పూజించి, అనంతరం నువ్వు ఉండలప్రసాదాన్ని ఆరగించారు. రోజు పగలంతా కొన్ని గ్రామాల్లో కొన్ని కుటుంబాలు ఉపవాసం ఉండటం,కొన్ని గ్రామాల్లో ఉదయం పూజ పూర్త య్యేవరకూ ఉండి భోజనం చేయటం ఆనవాయితీ. నాగుల చవితి నాడు 'ఓం నాగేంద్రస్వామినే నమ:పుట్ట మన్నును తీసి చెవికి పెట్టుకుంటే చెవి బాధలు, కంటి బాధలు తగ్గుతాయని నమ్మకం. సంతానం కోసం ఎదురుచూసే వారు కూడా నాగుల చవితి నాడు పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి.. పుట్టమన్నను తీసి పొట్టకు రాసుకుంటే.. గర్భాశయ సమస్యలు తొలగిపోయి.. పిల్లలు పుడతారని చాలా మంది నమ్ముతారు. ఈ పండుగ శివుడు, విష్ణువు, కాటికేయ మ గణేశుడితో ముడిపడి ఉంది, వీరంతా పాములతో ముడిపడి ఉన్నారు. వివాహిత స్త్రీలు తరచుగా ఉపవాసాలు పాటించ టం,వారి పిల్లల శ్రేయస్సు కోసం ప్రార్థినలు చేశారు.వ్యవసాయం, నీటి శుద్దీకరణలో పాములు పోషించే ప్రయోజనకరమైన పాత్ర కారణంగా హిందూ సంస్కృతిలో పాము పూజ ముఖ్యమైనదిగా చెప్పక తప్పదు. ప్రదక్షిణలు చేసి ఆ అక్షింతలను పుట్టపై చల్లటం, కొబ్బరి కాయ కొట్టి ఆ నీటిని పుట్టపై చల్లటంచేశారు.నాగుల చవితి నాడు 'ఓం నాగేంద్రస్వామినే నమ:పుట్ట మన్నును తీసి చెవికి పెట్టుకుంటే చెవి బాధలు, కంటి బాధలు తగ్గుతాయని నమ్మకం.

చెరుకు మద్దతు ధర ప్రకటన వాయిదా

విశాలాంధ్ర-జామి: ఈఏడాది చెరుకు మద్దతు ధర కోసం ఎదురు చూసిన రైతులకు మరికొన్ని దర ప్రకటన కోసం ఆగాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆహార సలహా మండలి సమావేశంలో సంకిలి యూఐడి ప్యారీ చక్కెర కర్మాగారం యాజమాన్యంతో జరిగిన చర్చలు ఫలవంతం కాలేదు. దీంతో ధర నిర్ణయాన్ని వచ్చే సోమవారంకు వాయిదా వేసారు. భీమసింగి పరిదిలో ఈఏడాది 11వేల టన్నులు, ఎన్‌సిఎస్ కర్మాగారం పరిదిలో 90వేల టన్నులు చెరుకు ఈఏడాది లభిస్తుందని కేన్ కమీషనర్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో సమావేశమైన ప్రజా ప్రతినిధులు సంకిలి యాజమాన్యం చెప్పిన ధరపై కలెక్టర్, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడులు అంగీకరించలేదు.. మరింత మద్దతు ధర ఉండాలని కోరారు. రైతులకు ఇన్సెంటివ్ పెంచేలా, ప్రయోజనం కలిగేలా ధరను ప్రకటించాలని కోరారు. అనంతరం వచ్చే సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ధరను ప్రకటించాలని సమావేశంలో నిర్ణయించారు. అందరి ఆమోదంతో మద్దతు ధర ప్రకటిస్తామని సమావేశంలో తెలిపారు.

గ్రంథాలయ ఉద్యమకర్తలకు ఘన నివాళులు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమకర్తలు కీ.శే.పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ ఆర్. రంగనాథన్ వారిని స్మరిస్తూ గురువారం ఘనంగా నివాళులర్పించారు. వారి జీవిత చరిత్రను విద్యార్థులచే చెప్పించడం జరిగినది. ప్రభుత్వ తెలుగు టీచర్ మల్లేశ్వరరావు, బొడ్డవర స్కూల్ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

"పానీపూరి శివ" ఆధ్వర్యాన మూడువేల మంది అయ్యప్పస్వాముల పూజలకు ఏర్పాట్లు

స్వగ్రామం చెల్లంనాయుడువలసలో భారీ ఏర్పాట్లుచేస్తున్న శివబృందం

విశాలాంధ్ర -పార్వతీపురం/ సీతానగరం: ఆయనో సాదారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. పెద్దగా చదువులేకపోయినా కుటుంబపోషణ కోసం గ్రామాన్ని విడిచి విశాఖలోని గాజువాకకు వలస వెళ్ళిపోయాడు. పానీ పూరి అంటే రెండు రాష్ట్రాల్లో గుర్తుకు వచ్చే గ్రామం చెల్లంనాయుడువలస.ఎక్కడ పానీపూరి, చాట్ ఉన్న అక్కడ చెల్లంనాయుడువలస వారు ఉన్నట్లని చెప్పవచ్చు.చెల్లం నాయుడువలసవారే పానీ పూరి వ్యాపారానికి శ్రీకారం చుట్టారని రెండు రాష్ట్రాల్లో నానుడి.అటువంటి పానీపూరీ, చాట్ అమ్మకానికి గాజువాకలో శ్రీకారం చుట్టాడు శివ వురఫ్ తెంటు ఈశ్వరరావు, రుచి, శుభ్రతకు మారుపేరుగా తన పానీపూరీ, చాట్ వ్యాపారంను అందరికీ పరిచయంచేసి పానీపూరి శివగా పేరొందాడు.గాజువాకవెళ్ళే ప్రతీచిన్నవాడి నుండి పెద్దతరహా వ్యక్తులు ఎవరైనా తన పానీపూరి, చాట్ రుచి చూడాల్సిందే.ఆయనతోపాటు అతని తల్లిదండ్రులు,కుటుంబసభ్యులంతా కలిసి ఇదేవ్యాపారాన్నిచేస్తున్నారు. అటువంటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న శివ అసలుపేరు తెంటు ఈశ్వరరావు. అతడు పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతా నగరం మండలంలోని చెల్లంనాయుడు వలస గ్రామానికి చెందిన వ్యక్తి. అతను తన సంపాదనలో సగం ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు కేటాయించి అందరిచేత భేష్ అనిపించుకుంటున్నారు. గత 13ఏళ్లుగా అయ్యప్పస్వామిదీక్ష చేస్తున్న స్వాములకు పెద్దఎత్తున బిక్షలు పెట్టడమే గాక బిక్షలకు అన్ని రాజకీయపార్టీల ప్రముఖులను, సినీ ప్రముఖులను, జిల్లా మండల ప్రజాప్రతినిదులను, జిల్లా, మండల అధికారులను ఆహ్వానించి వారికి సత్కారాలు, సన్మానాలు చేయడం అతని హాబీగా కొన సాగిస్తున్నారు. గత ఆరేళు గా తనస్వగ్రామం చెల్లంనాయుడు వలసలోనే పెద్దఎత్తున స్వాములకు బిక్షలను పెట్టీ వారికి సత్కారాలుచేయడం, పెద్దఎత్తున తరలివచ్చిన అతిథు లకు సత్కారాలు, సన్మానాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామపెద్దలు, గ్రామ స్తులు తెలిపారు. పదిమందికి సహాయ సహకారాలు అందజేస్తున్న శివను ఇటీవల సోనుసూద్ వంటి స్టార్ హీరో అభినందనలు చెప్పడం తన జీవితంలో మరుపురాని అనుభూతని శివ విశాలాంధ్ర కు చెప్పారు. ఈనెల 19న తన గ్రామంలో అయ్యప్ప స్వాముల పూజలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతీయేటా తాను చేస్తున్న అయ్యప్పస్వామి దీక్ష కార్యక్రమా నికి మూడు నెలలు నుండే రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ,మండల, గ్రామ ప్రజా ప్రతినిదులకు, నాయకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు పెద్దఎత్తున ఆహ్వా నాలు అందజేసి పిలవడం ,వారువచ్చి విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని శివ చెప్పారు. ఆదివారంనాడు తనగ్రా మంలో మూడువేల మందికి బిక్షలు ఏర్పాటుచేయడంతోపాటు పార్వతీపురం, బొబ్బిలి, లచ్చయ్యపేట అనాధఆశ్రమ సంస్థలకు, బొబ్బిలిలోని అన్నా క్యాంటీన్ కు కూడా ఒకరోజు అన్నదానం చేస్తున్నట్లు శివ చెప్పారు. శివ చేస్తున్న సేవా కార్యక్రమాలను, ఆధ్యాత్మి కత కార్యక్రమాలను బొబ్బిలిరాజా బేబీ నాయన, ఎమ్మెల్యే జోగారావు, మాజీ ఎమ్మెల్యేలు తెంటు రాజా,బొబ్బిలి చిరం జీవులు, నియోజకవర్గంలోని నాయకులు, చెల్లంనాయుడువలస గ్రామస్థులు కొనియాడారు. తన సంపాదనలో కొంతబాగాన్ని సేవాకార్యక్రమాలకు వినియో గిస్తున్న శివను యువత కూడా ఆదర్శంగా తీసుకొని పలువురు పేదలను ఆదుకోవాలని, శివతరహాలో ఆధ్యాత్మికతను యువతఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరుకుందాం.